

జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న మంత్రి టీజీ భరత్

స్వేచ్ఛా గీతం వీరుల త్యాగఫలం



'ఎంతోమంది వీరుల త్యాగఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాత్రంత్ర్యం. జాతిపిత మహాత్మా గాంధీ నేతృత్వంలో ఎందరో త్యాగధనులు అలుపెరుగని పోరాటాలు చేసి మనకు స్వాతంత్ర్యాన్ని కల్పించారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవం వేళ అమరులైన మహనీయులను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తితో రాష్ట్రాన్ని, జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపుదాం..'

\- టీజీ భరత్,
రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి

- మహనీయుల స్ఫూర్తితో కర్నూలు జిల్లా అభివృద్ధి
- అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి
- రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్
- పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో మిన్నంటిన పంద్రాగస్టు సంబరాలు
- జిల్లా వ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



కర్నూలు(కల్చరల్), ఆగస్టు 15: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని, ప్రజలు ఇచ్చిన తీర్పును వమ్ము చేయకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేస్తోందని రాష్ట్ర మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. గురువారం జిల్లా వ్యాప్తంగా 78వ స్వాతంత్ర్య వేడుకలు వైభవంగా జరిగాయి. కర్నూలు నగరంలోని జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య వేడుకలకు మంత్రి టీజీ భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎస్పీ జి.బిందు మాధవ్ ఆయనకు స్వాగతం పలికారు. మంత్రి టీజీ భరత్ తొలుత జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు. అనంతరం మైదానంలో ప్రత్యేక వాహనంపై తిరుగుతూ పోలీసు సాయుధ దళాలను పరిశీలించి, గౌరవ వందనాన్ని స్వీకరించారు. తర్వాత మంత్రి జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులను పలకరించి వారిని సత్కరించారు. అలాగే ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులకు ఆయన ప్రశంసాపత్రాలు అందజేశారు. పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాళ్లను పరిశీలించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల సమష్టి కృషితో జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపుదామని అన్నారు. రాష్ట్రంలో సుపరిపాలనకు నాంది పలుకుతూ ముఖ్యమంత్రి బాధ్యతలను తీసుకున్న తొలిరోజే ఐదు కీలక ఫైళ్లపై సంతకాలు చేసి మాట నిలబెట్టుకున్నారన్నారు. 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ, సామాజిక పింఛన్లు రూ.4వేలకు పెంపు, అన్న కాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు వంటివి చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఏడాదికి 15 శాతం వృద్ధి సాధన దిశగా రాష్ట్ర ప్రభుత్వం విజన్ ప్లాన్‌ను రూపొందిస్తోందని చెప్పారు. అదేవిధంగా 100 రోజులు, ఏడాది, 5 ఏళ్ల లక్ష్యాలతో జిల్లా స్థాయి ప్రణాళికను రూపొందించుకొని వాటి అమలు దిశగా ముందడుగు వేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, పారిశ్రామికాభివృద్ధి, ఉచిత ఇసుక, గృహ నిర్మాణం, విద్యారంగం, వ్యవసాయం, హార్టికల్చర్, పశు సంవర్థకం, ఉపాధి హామీ, సంక్షేమం, మహిళా సాధికారత, వైద్యారోగ్యం, అన్న క్యాంటీన్లు, పౌర సరఫరాలు, రహదారుల అభివృద్ధి, ఎనర్జీ, గ్రామీణ నీటి సరఫరా, జలవనరులు, కర్నూలు నగరపాలక సంస్థ, అటవీ విస్తీర్ణం పెంపు, పర్యాటక రంగం, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు, రెవెన్యూ సదస్సుల నిర్వహణ, నైపుణ్యాభివృద్ధి తదితర అంశాలపై ప్రసంగించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేళ జిల్లా అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని మరోసారి పిలుపునిచ్చారు. జిల్లాను అభివృద్ధికి సహకరిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు, ఇతర ప్రజా ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కర్నూలు పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ నవ్య, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి భరత్



పోలీసుల కవాతు



స్వాతంత్ర్య వేడుకల్లో విద్యార్థుల సాహస ప్రదర్శన



విద్యార్థినుల సంప్రదాయ నృత్యం



దేశభక్తి గీతాలకు విద్యార్థినుల డాన్స్

ఆకట్టుకున్న శకటాలు... స్టాల్స్..

కర్నూలు(న్యూసిటీ), ఆగస్టు 15: 78వ స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా వివిధ శాఖల అధికారులు ఏర్పాటు చేసిన శకట ప్రదర్శనలు, పోలీసు కవాతు మైదానంలో ఆకట్టుకున్నాయి. వ్యవసాయ శాఖ శకటం ప్రథమ బహుమతికి ఎంపికకాగా, సర్వశిక్షణ అభియాన్ శాఖ శకటానికి ద్వితీయ బహుమతి, గృహనిర్మాణ శాఖ శకటానికి మూడో బహుమతి లభించాయి. డీఆర్‌డీఏ, ఐకేపీ శాఖ ఆసరా, చేయూత, పింఛన్ కానుక తదితర అంశాలతో, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ చికిత్సపై శకటం, డ్వామా శాఖ జలకళ శకటం, సివిల్ సప్లయ్స్ శాఖ నిత్యావసర సరుకుల పంపిణీ శకటం, పోలీసు శాఖ రేస్ వెహికిల్ కమ్యూనికేషన్ శకటం, మొబైల్ కమాండెంట్ పోస్ట్ పాల్కన్ శకటం, జిల్లా అగ్నిమాపక శకటాలు ఆకట్టుకున్నాయి. వేడుకల్లో భాగంగా జిల్లా పోలీసు కవాతు మైదానంలో ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాళ్లు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఇందులో వ్యవసాయ శాఖ స్టాల్, జిల్లా విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ స్టాల్, ఏపీఎంఐపీ శాఖ స్టాల్‌కు, ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల స్టాళ్లు, సమాచార శాఖ, చేనేత జౌళి శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, రెడ్‌క్రాస్, డీఆర్‌డీఏ-వైకేపీ, నీటి యాజమాన్య సంస్థ, విద్యాశాఖ, సివిల్ సప్లైస్ శాఖల స్టాళ్లు ఆకట్టుకున్నాయి.



ఎన్టీఆర్ వైద్య సేవ శకటం





శకటాల ప్రదర్శన





ఐసీడీఎస్ స్టాల్‌ను పరిశీలిస్తున్న మంత్రి, కలెక్టర్, ఎస్పీ, జేసీ



పంద్రాగస్టు వేడుకల్లో భాగంగా స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను సత్కరిస్తున్న మంత్రి భరత్

కలెక్టరేట్‌లో పతాకావిష్కరణ



కలెక్టరేట్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు కలెక్టరేట్ ఆగస్టు 15: కలెక్టర్ కార్యాలయంలోని గురువారం 78వ స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. జాతీయ జెండాను కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నవ్య, డీఆర్వో మధుసూదన్‌రావు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

ఆదోనిలో ఆధిపత్య పోరు

- పార్థసారథి వర్సెస్ మీనాక్షి నాయుడు
- ఒకరిపై ఒకరు బహిరంగ ఆరోపణలు

ఆదోని, ఆగస్టు 15: ఆదోనిలో ఆధిపత్య పోరుకు బీజం పడింది. ఎన్నికల్లో కలసిమెలసి పనిచేసిన వాళ్లు ఇప్పుడు ఒకరిపై ఒకరు కత్తులు దూసుకుంటున్నారు. ఇన్నాళ్లు స్తబ్దుగా ఉన్న కూటమిలోని అంతర్గత పోరు స్వాతంత్ర్య దినోత్సవం రోజున బహిర్గతమైంది. ఒక వైపు మాజీ ఎమ్మెల్యే కె.మీనాక్షి నాయుడు, మరో వైపు బీజేపీ నుంచి గెలిచిన ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథిలు గురువారం వేర్వేరుగా విలేకరుల సమావేశాలు నిర్వహించి తమ ఆవేదనను, ఆక్రోశాన్ని వెల్లగక్కారు. ఓ వైపు సిట్టింగ్ ఎమ్మెల్యే.. మరో వైపు తన సీటును త్యాగం చేసి ఆ ఎమ్మెల్యేను దగ్గరుండి గెలిపించిన మాజీ ఎమ్మెల్యే. వెరసి ఆదోని కూటమి రాజకీయం రసకందాయంలో పడింది.

అధికారంలో ఉన్నామా? లేదా?


మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు



అసలు మనం అధికారంలో ఉన్నామా లేదా అన్న అనుమానం కలుగుతోందని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కె.మీనాక్షి నాయుడు అన్నారు. గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి వ్యవహార శైలిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి ద్వారా ఆదోని ఎమ్మెల్యేగా గెలిచిన పార్థసారథి స్వతంత్రంగా గెలిచినట్టుగా టీడీపీ నాయకులందరినీ దూరం పెట్టారని ఆరోపించారు. అసలు ప్రజలకు వాస్తవాలు చెప్పాలని, అవాస్తవాలు చెప్పడం ఏమిటని సూటిగా ప్రశ్నించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌కు రూ.80 కోట్లు వచ్చాయని, దాన్ని ఖర్చు చేయలేదని అసెంబ్లీలో పేర్కొనడాన్ని తప్పుబట్టారు. అసెంబ్లీ అయిన తర్వాత ఆదోని మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు రూ.37 కోట్లు వచ్చాయని చెప్పారని, ఇలా రెండు చోట్ల వేర్వేరుగా మాట మార్చి చెప్పడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే చెప్పిన మాటల్లో ఏ ఒక్కటి నిజం లేదన్నారు. అవాస్తవాలు చెప్పడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. పార్థసారథి గెలుపు కోసం 22 రోజుల పాటు రాత్రిపగలు లేకుండా కష్టపడ్డామన్నారు. గెలిచిన వెంటనే కేంద్ర ప్రభుత్వం నిధులు తెస్తామని చెప్పారని, తెచ్చారా అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులపై దౌర్జన్యాలు చేశారన్నారు. తమపై దాడులకు పాల్పడిన వైసీపీ నాయకులను బీజేపీలోకి చేర్చుకోవడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. ఉమ్మడిగా చేయాల్సిన కార్యక్రమాలు సైతం స్వతంత్రంగా చేస్తున్నారని ఇది సబబేనా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా గెలిపించుకోవడమే తాము చేసిన తప్పు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు బత్తిన కుబేర్నాథ్, శ్రీకాంత్ రెడ్డి ఉమ్మి సలీం ఉన్నారు.

అబద్ధాలు చెప్పే అవసరం నాకు లేదు

స్పందించిన ఎమ్మెల్యే పార్థసారథి



ప్రజలకు అబద్ధాలు చెప్పే అవసరం తనకు లేదని, అధికారులు ఇచ్చిన రికార్డుల పరంగా అసెంబ్లీలో మాట్లాడినట్లు ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పేర్కొన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడుతో కలిసి పని చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. తన దగ్గర ఉన్న రికార్డులు పరంగా మాట్లాడానని, అవి కూడా ఆయనకు చూపిస్తానన్నారు. టీడీపీలో ఐదు వర్గాల వారు ఎన్నికల సమయంలో రాత్రి, పగలు అన్న తేడా లేకుండా కృష్టపడ్డారని, అలాంటి వారికి అన్యాయం చేయనని స్పష్టం చేశారు తనకు అందరూ కావాలని అన్నారు. కూటమి అనే వృక్షం కింద ఉన్నామని ఎవరైనా, రావచ్చు వెళ్లొచ్చని అన్నారు. మీనాక్షినాయుడు వల్లే టీడీపీలో ఉన్న వర్గాలు ఏకతాటిపైకి రాలేదన్నారు. బీజేపీ బలోపేతం కోసం పార్టీలో చేర్చుకోవడం తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఆయనకు అంటిన బురదను తనకు పూయాలనుకోవడం మంచిది కాదన్నారు. ఆదోనిలో 60-40 అనే పదానికి తాను చాలా వ్యతిరేకమన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని చురకలంటించారు. ఇక నుంచి జరగబోయే కార్యక్రమాలకు ప్రత్యేకంగా ఓ వ్యక్తిని ఏర్పాటు చేసి కూటమి అభ్యర్థులందరికీ ఫోన్ చేసి ఆహ్వానిస్తానన్నారు. మీనాక్షి నాయుడుకు స్వయంగా తానే ఫోన్ చేసి చెబుతానని అన్నారు. అందరూ కలిసి ఆదోనిని అభివృద్ధి చేద్దామని పిలుపునిచ్చారు. ఎస్‌కేడీ కాలనీలో నిర్మించిన వైసీపీ కార్యాలయం ముమ్మాటికీ అక్రమ కట్టడమైనదిని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన డీఐజీ కోయ ప్రవీణ్



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న డీఐజీ కోయ ప్రవీణ్



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్పీ జి. బిందు మాధవ్

కర్నూలు, ఆగస్టు 15: జిల్లా పోలీస్ శాఖలో 78వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. డీఐజీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ జాతీయ పతాక ఆవిష్కరణ చేసి జెండా వందనం చేశారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీఐజీ మేనేజర్ విజయరాజు, డీఐజీ సీసీ రత్నప్రకాష్, ఆర్ఐ జావేద్, డీఐజీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

- జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ జి. బిందు మాధవ్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. స్పెషల్ బ్రాంచ్ సీఐలు నాగరాజు యాదవ్, శ్రీనివాసరెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐలు మల్లికార్జున, రంగయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





ఎన్.రామలక్ష్మి ఆర్డీఓ,పత్తికొండ

ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు

కర్నూలు కలెక్టరేట్/ కర్నూలు న్యూసిటీ/ నంద్యాల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవాల్లో భాగంగా కర్నూలు, నంద్యాల జిల్లాల పరిధిలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి మంగళవారం సేవా పురస్కారాల ప్రదానోత్సవం పండుగలా సాగింది. విధి నిర్వహణలో ఉత్తమ పనితీరును కనబరచిన వారికి పురస్కారాలు అందజేయడం ఆనవాయితీ. అందులో భాగంగా ఈసారి పురస్కారాలకు వందల సంఖ్యలో ఎంపిక చేశారు. కర్నూలులో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర మంత్రి టీజీ భరత్, నంద్యాల జిల్లాలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిలు ఉత్తమ అధికారులకు పురస్కారాలను ప్రదానం చేశారు. ఆ ఫొటోలే ఇవి..



ఏ పద్మజ, డీఆర్వో, నంద్యాల

కర్నూలు జిల్లా...



కే.మధుసూదన్‌రావు డీఆర్‌ఓ | ఎం.శేషిరెడ్డి ఆర్డీఓ, కర్నూలు | టి. చిరంజీవి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ | రమణ సెట్యూరు, సీఈఓ | టి. హిమప్రభాకర్‌రాజు సీపీఓ | జే. రంగలక్ష్మీదేవి డీడీ, సోషల్ వెల్ఫేర్ | కే. శ్యాముల్ డీఈఓ | ఎస్.రామాంజనేయులు డీసీఓ



డి. పర్మిల సివిల్‌సప్లై డీఎం | డా.ఎల్. భాస్కర్ డీఎంఅండ్‌హెచ్‌ఓ | సునీల్ కన్నా డీఎంఓ | పి. నాగరాజునాయుడు డీపీఓ | కే. శ్రీధర్ డీటీసీ | పి. విజయ డీటీఓ | పి. అనుపమ డీపీఎం | పి.ఎస్. వరలక్ష్మి డీఏఓ



డా.శ్రీనివాసులు జేడీ, పశుసంవర్ధక శాఖ | డి.ఉమాదేవి ఏపీఎంఐపీ, | సలీంబాష పీడీ, డీఆర్‌డీఏ | అమర్‌నాథరెడ్డి పీడీ, డ్వామా | పి. శ్రీనివాసులు ఆర్ఎం.ఏపీఎస్ఆర్టీసీ | ఎం. ఉమాపతి ఎస్ఈ, విద్యుత్‌శాఖ | రాజశేఖర్ ఎస్ఈ, టిడ్కో | కే.రామ మురళీమోహన్ కలెక్టరేట్



వి. గిరికుమార్‌రెడ్డి డిటీ | ఎం. శ్రీధర్ సీఐ | మన్సూరుద్దీన్ సీఐ | వి. శ్రీనివాసులు సీఐ సైబర్‌సెల్ | షాజహాన్‌బాబు ఎస్ఐ | రంగారావు కానిస్టేబుల్ | వినోద్‌కుమార్ నాయక్ సెబ్, ఏఈఎస్ | రాజేంద్రప్రసాద్ సెబ్, సీఐ



పివి. రామలింగేశ్వర్ కేఎంసీ, కమిషనర్ | షాకీర్ హుస్సేన్ ఎంఈ.కేఎంసీ | జనార్దన్ ఏఈ, కేఎంసీ | రవిప్రకాష్ ఎంఏఓ | కాశన్న అగ్రికల్చర్ | తిమ్మమ్మ డీఎల్‌పీఓ | నూర్జహాన్ డీఎల్‌పీఓ | పరిమళ సివిల్ సప్లై



జితేంద్ర జడ్పీ | మహ్మద్ హక్ జడ్పీ | వీరేంద్రకుమార్ జడ్పీ | చంద్రశేఖర్‌రెడ్డి ఏఓ,కల్లూరు | కరెన్న డీఈ, ఎస్ఎస్ఏ | షేక్ రఫీ ఎస్ఎస్ఏ | గాయత్రి సేల్స్‌టాక్స్ | రాంసింగ్‌నాయక్ డీఎల్‌డీఓ



సైరాబాను డీఎల్‌డీఓ | పార్థసారథి డీఎల్‌డీఓ | ఎం. రాంప్రసాద్ కార్మిక శాఖ | వేణుగోపాల్ మైనార్టీ శాఖ | డా.పి.ఉమ డీపీఎంఓ | డా.కే.మాధవి క్యామల ప్రొఫెసర్ | మంజులాదేవి స్టాఫ్‌నర్సు | టి.సుప్రజ హెచ్‌డబ్ల్యూఓ

నంద్యాల జిల్లా...



వి మల్లికార్జునరెడ్డి, ఆర్డీవో, నంద్యాల | ఎం దాసు, ఆర్డీవో, ఆత్మకూరు | బి మహేశ్వరరెడ్డి, ఆర్డీవో, డోన్ | సుధారాణి, టీజీ రైల్వేస్ | ఎస్ బసీరున్నీసా బేగం, జిల్లా ఇన్‌ఛార్జి అండ్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ | జె మల్లికార్జునయ్య, డీపీఆర్వో, నంద్యాల | ఎస్ రజియా సుల్తానా, డీపీటీవో. | సిపి ప్రతాప్‌రెడ్డి, ఏపీ స్కిల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్.



ఏవీ శ్రీధర్‌రెడ్డి, ఎస్ఈ, ఆర్అండ్‌బీ | బీ రామచంద్ర, జిల్లా మైనింగ్ అండ్ జియాలజీ అధికారి. | ఎం లక్ష్మీదేవి, జిల్లా ట్రెజరీ అండ్ అకౌంట్స్ అధికారి | బీ రాజు, డీఎం, సివిల్ సప్లైస్ | జె వేణుగోపాల్, జిల్లా ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ అధికారి | జి శివారెడ్డి, జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి | ఎస్ మురళీకల్యాణి, డీఎల్‌డీవో | డా ప్రభాకర్‌రావు, సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, నంద్యాల.



కే సుధాకర్‌రెడ్డి, డీఈవో, నంద్యాల | యూ నాగరాజు, జిల్లా ఉద్యానశాఖ అధికారి | మంజులవాణి, డీపీవో, నంద్యాల | ఆర్ రామచంద్రారెడ్డి, పీడీ, డ్వామా | ఎం వెంకటసుబ్బయ్య, జిల్లా కో ఆపరేటివ్ అధికారి. | ఈవీ సుబ్బారెడ్డి, డిప్యూటీ సీఈవో, జిల్లా పరిషత్ | డా జయరాం, కమిషనర్, డోన్ మునిసిపాలిటీ. | ఎం సతీశ్ కుమార్ , సీసీ, కలెక్టర్.



పీ మౌలాలి, దఫేదార్, కలెక్టర్ | పి మహమ్మద్ రఫీ, గన్‌మ్యాన్, కలెక్టర్ | టీ హేమంత్‌కుమార్, సీసీ, జాయింట్ కలెక్టర్ | రాజారావు, డ్రైవర్, జాయింట్ కలెక్టర్ | కే మాధవిరెడ్డి, సీసీ, డీఆర్‌ఓ | బి సురేఖ, డీటీ, ఏ సెక్షన్, కలెక్టరేట్ | బి మంజులారెడ్డి, డీటీ, ఎలక్షన్ సెల్



ఉషారాణి, ఏవో, బీఏఎల్ ల్యాబ్, సివిల్ సప్లైస్ | కేవీఎల్ ప్రసాదరావు, డీఎస్‌వో, సివిల్ సప్లైస్ | కే సుజాతమ్మ, సీనియర్ ఇన్‌స్పెక్టర్, జిల్లా కో ఆపరేటివ్ కార్యాలయం | డి రసూల్, మునిసిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డోన్ | టి వినోద్ కుమార్, మెడికల్ ఆఫీసర్, డీఎంహెచ్‌వో, నంద్యాల | డి బుజ్జమ్మ, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ, డోన్. | డా శైలజ, సివిల్ సర్జన్, ఏరియా ఆసుపత్రి, బనగానపల్లె | డా కె తిరుపతి, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టు, సీహెచ్‌సీ, పాణ్యం.



బి శేఖర్ అంబాపురం, ఎఫ్ఏ, ఎంపీడీవో, బేతంచర్ల | బి ఉషారాణి, సీవోఅండ్ఏఏ, ఎంపీడీవో, మిడుతూరు | కే శ్రీనివాసులు, లీడింగ్ ఫైర్‌మ్యాన్, బనగానపల్లె | టి వెంకటరమణ, ఫైర్‌మ్యాన్, శ్రీశైలం | జి సుబ్బారావు, డ్రైవర్ ఆపరేటర్, నంద్యాల | షేక్ ఖాసీంవలి, ఫుడ్ సేఫ్టీ అధికారి, డివిజన్-2, నంద్యాల | ఈ శివ శంకర్, ఫారెస్టు సెక్షన్ అధికారి, ప్యాపిలి సెక్షన్. | భాష్యం మహేశ్, ఫారెస్టు బీట్ అధికారి, పాణ్యం రేంజ్



డా ఎం మదన్‌మోహన్, ప్రొఫెసర్, జీజీహెచ్, నంద్యాల. | డా ఎస్ మల్లికార్జున, అసోసియేట్ ప్రొఫెసర్, జీజీహెచ్, నంద్యాల | డా పి మహేంద్రకుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్, జీజీహెచ్, నంద్యాల. | డా యూ మంజునాథ్, చీఫ్ బయోకెమిస్ట్, జీజీహెచ్, నంద్యాల | ఎం బాలకృష్ణుడు, డివిజనల్ పంచాయతీ అధికారి, డోన్ | జీఎస్‌వి ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్, డీపీవో, నంద్యాల | కే సరళ కుమారి, ఎనలిస్టు, జిల్లా భూగర్భ నీటి శాఖ, నంద్యాల | వై కేశవరావు, సీనియర్ అసిస్టెంట్, జిల్లా భూగర్భ నీటి శాఖ, నంద్యాల

కూలీల ఆటోను ఢీకొన్న కంటైనర్

- కర్నూలు వాసులు ఇద్దరు దుర్మరణం
- 15మందికి గాయాలు, ముగ్గురి పరిస్థితి విషమం
- తెలంగాణ రాష్ట్రం గద్వాల జిల్లాలో ఘటన



బోల్తా పడిన ఆటో

అలంపూర్ చౌరస్తా, ఆగస్టు 15: తెలంగాణ రాష్ట్రం జోగుళాంబ గద్వాలలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కర్నూలుకు చెందిన ఇద్దరు దుర్మరణం కాగా, 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండల పరిధిలోని 44వ నెంబర్ జాతీయ రహదారిపై ఈ సంఘటన జరిగింది. ఎస్ఐ శ్రీనివాస్ నాయక్ తెలిపిన మేరకు వివరాలు ఇలా... కర్నూలు జిల్లా పేపర్ మిల్లు తాండ్రపాడు గ్రామానికి చెందిన 17 మంది మహిళా కూలీలు గురువారం ఉదయం అదే గ్రామానికి చెందిన ఆటోలో ఉండవెల్లి మండల పరిధిలోని కంచుపాడు గ్రామంలోని వ్యవసాయ పొలానికి కూలీ పనులకు బయలు దేరారు. 44వ జాతీయ రహదారిపై వరసిద్ధివినాయక పత్తి మిల్లు సమీపంలో వీరు ప్రయాణిస్తున్న ఆటోను రాజస్థాన్‌కు చెందిన కంటైనర్ లారీ ఐరన్‌లోడ్‌తో హైదరాబాద్ వైపు వెళ్తూ వెనుకనుంచి ఢీకొట్టడంతో బోల్తాపడింది. ఆటోలో డ్రైవర్ పక్కన కూర్చున్న లక్ష్మీదేవి (56) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న హైవే, 108 సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన డ్రైవర్ నరసింహులు, రమాదేవి, అనిత, ప్రియాంక, నందిని, రాధలతో పాటు మరో 11 మందిని కర్నూలు ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రమాదేవి(40) మృతి చెందింది. మరో ముగ్గురు ప్రియాంక, నరసింహులు, అనిత పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ పరారయ్యాడని, అతడిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

జిల్లా కోర్టు కార్యాలయంలో పంద్రాగస్టు వేడుకలు

కర్నూలు లీగల్‌ఆగస్టు 15: జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయాధికారి జి.కబర్ది పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయాధికారులు జి.ప్రతిభాదేవి, జి.భూపాల్ రెడ్డి, పి.పాండురంగారెడ్డి, ఉప న్యాయాధికారులు టి.మల్లీశ్వరి, దివాకర్, డీఎల్‌వీ శేషాద్రి, జూనియర్ సివిల్ న్యాయాధికారులు టి.జ్యోష్న దేవి, ఎం.సరోజనమ్మ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి బీఎస్ రవికాంత్ ప్రసాద్, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు పాలూరి రవిగువేరా తదితరులు పాల్గొన్నారు.





జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి జి.కబర్ది, రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణ రెడ్డి

లోకాయుక్త కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. లోకాయుక్త కార్యాలయ ఆవరణలో రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించా రు. ఈ కార్యక్రమంలో ఉప లోకాయుక్త పి.రజిని సిబ్బంది పాల్గొన్నారు.

త్రీటౌన్ సీఐకి ఇండియన్ పోలీస్ మెడల్

కర్నూలు, ఆగస్టు 15: కర్నూలు త్రీటౌన్ సీఐ మురళీధర్ రెడ్డి గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డు అందుకున్నారు. 2023 ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం త్రీటౌన్ సీఐ మురళీధర్ రెడ్డికి ఈ అవార్డు ప్రకటించింది. ఈ ఏడాది స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఈయనకు ఇప్పటికే 125 గుడ్ సర్వీస్ ఎంట్రీ అవార్డులు, ఏడు క్యాష్ రివార్డులు, 5 ప్రశంసాపత్రాలు, పోలీసు సేవా పథకం, డీజీపీ కమాండేషన్ అవార్డులు లభించాయి. బెస్ట్ ఇండోర్ పర్ఫార్మెన్స్ హోం మినిస్టర్ ట్రోఫీ, బెస్ట్ పర్ఫార్మెన్స్ డీజీపీ, ఐజీపీ ట్రోఫీ, ఏపీ పోలీసు అకాడమి ఆల్ రౌండు బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డు కింద చీఫ్ మినిస్టర్ పిస్టల్ ఫర్ ఆల్ రౌండు కింద అవార్డులు వరించాయి. గత ఏడాది అవినాశ్ రెడ్డి అరెస్టు సందర్భంలో కూడా వైసీపీ నాయకులకు ఆయన గట్టిగానే సమాధానం ఇచ్చారు.



సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అవార్డు అందుకున్న త్రీటౌన్ సీఐ మురళీధర్ రెడ్డి

ఆంధ్రజ్యోతి కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు

కర్నూలు రూరల్, ఆగస్టు 15: నగర శివారులోని ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. కార్యాలయ ఆవరణంలో బ్రాంచ్ మేనేజర్ ఎ.లక్ష్మణ్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య వేడుకల ప్రత్యేకత గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎడిషన్ ఇన్‌చార్జ్ చల్లా నవీన్‌కుమార్ నాయుడు, బ్యూరో ఇన్‌చార్జ్ గోరంట్ల కొండప్ప, సర్క్యులేషన్ మేనేజర్ సోమశేఖరరెడ్డి, ఏబీఎన్ స్టాఫ్ రిపోర్టర్ సుంకన్న ఇతర విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయ సిబ్బంది

జీజీహెచ్‌లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం


ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్

కర్నూలు(హాస్పిటల్), ఆగస్టు 15: కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలోని న్యూడయాగ్నస్టిక్ బ్లాకు వద్ద 500 కేవీఏ సబ్ స్టేషన్ యార్డును గురువారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సి. ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ట్రాన్స్‌ఫార్మర్ వల్ల న్యూడయాగ్నస్టిక్ బ్లాకులో 3 ఎక్స్‌రే యంత్రాలు ప్రారంభమవుతాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎస్ఆర్ఎంవో డా.హేమ నళిని, ఏఆర్ఎంవో డా.వెంకటరమణ, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ శివకుమార్, ఎలక్ట్రికల్ ఇంజనీర్ ఏఈ శివలింగం పాల్గొన్నారు.

త్వరలో డిజిటల్ ఐపీ సేవలు: త్వరలో డిజిటల్ ఐపీ మాడ్యుల్‌ను ప్రారంభించి, కేషీట్ లేకుండా రోగులకు సేవలు అందించనున్నట్లు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా.సి. ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆసుపత్రిలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆసుపత్రి సూపరింటెండెంట్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రిన్సిపాల్ డా. చిట్టి నరసమ్మతో కలిసి ఆయన ఉత్తమ సేవలు అందించిన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించారు. సూపరింటెండెంట్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో అడ్మిషన్ అయిన రోగులకు పేపరు లేకుండా కేషీట్ ఉంటుందని, దీని కోసం వైద్యులు, నర్సింగ్ సిబ్బంది అందరూ కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలన్నారు. సీఎస్ఆర్ఎంవో డా. వెంకటేశ్వరరావు, డిప్యూటీ సీఎస్ఆర్ఎంవో డా.హేమనళిని, ఏఆర్ఎంవో డా.వెంకటరమణ, ఆసుపత్రి ఏడీ రమేష్‌బాబు, నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రీబాయి పాల్గొన్నారు.

విద్యార్థినులకు బహుమతుల ప్రదానం


విద్యార్థినులకు బహుమతులు అందజేస్తున్న విద్యా కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు

కర్నూలు(కల్చరల్), ఆగస్టు 15: కర్నూలు మండలం, దిన్నెదేవరపాడు జడ్పీ ఉన్నత పాఠశాల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ ఎం.వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ మాధవస్వామి, గ్రామ పెద్దలు మోహన్‌రెడ్డి, పురుషోత్తం రెడ్డి, సర్వేశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల్లో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలు పొందిన విద్యార్థినులకు వారు బహుమతులు అందజేశారు.

వివాదంగా మారుతున్న ఎస్ఎంసీ ఎన్నిక

కోడుమూరు(రూరల్), ఆగస్టు 15: మండలంలోని లద్దగిరి ఉన్నత పాఠశాలలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ వివాదాస్పదంగా మారుతోంది. షెడ్యూల్ మేరకు ఈనెల 8న చేపట్టిన ఎస్ఎంసీ ఎన్నిక కోరం లేక వాయిదా పడింది. దీంతో పాటు అమడగుంట్లలో 3 పాఠశాలలు, కల్లపరి ఎంపీపీఎస్, పులకుర్తి జడ్పీ, కేజీబీవీలో ఎన్నిక జరుగలేదు. ఆయా పాఠశాలల్లో తిరిగి ఈ నెల 17న నిర్వహించడానికి ఉన్నతాధికారులు నిర్ణయించారు. అయితే లద్దగిరి ఉన్నత పాఠశాలలో ఎన్నికలను రహస్య ఓటింగ్‌తో జరపాలని విద్యార్థుల తల్లిదండ్రులు పట్టుబడుతున్నారు. ఈ విషయమై టీడీపీ నాయకులతో పలుమార్లు హెచ్ఎం మధును కలిసి విన్నవించారు. రహస్య ఓటింగ్ జరిగిన కల్లపరి ఉన్నత పాఠశాల ఎన్నికను హెచ్ఎం దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక పరిస్థితుల దృష్ట్యా ఇక్కడ కూడా రహస్య ఓటింగ్ జరపాల్సిందేనని విద్యార్థుల తల్లిదండ్రులు గట్టిగా డిమాండ్ చేయడంతో హెచ్ఎం లిఖితపూర్వకంగా ఒప్పుకున్నారు. ఆపై రెండు రోజుల్లోనే రహస్య ఓటింగ్‌పై హెచ్ఎం మాటమార్చి వ్యతిరేకిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. రాజకీయ ఒత్తిళ్ల కారణంగానే హెచ్ఎం మాటమార్చారని విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడ్డారు.

విద్యుదాఘాతంతో అవుట్ సోర్సింగ్ ఉద్యోగి మృతి

కర్నూలు(న్యూసిటీ), ఆగస్టు 15: నగర పాలక సంస్థలో ఇంజనీరింగ్ విభాగంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగి దేవదాసు రాజ్‌విహార్ కూడలి, అంబేడ్కర్ భవన్ ఎదురుగా ఉన్న డీవైడర్ మధ్యలో మొక్కలకు నీళ్లు పోస్తుండగా.. విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. విషయం తెలుసు కున్న నగర మేయర్ బీవై రామయ్య, కమిషనర్ పీవీ రామలింగేశ్వర్ విచారణ వ్యక్తం చేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు.




నారాయణ పాఠశాలలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, టీడీపీ కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న తిక్కారెడ్డి, నాయకులు

జిల్లా పరిషత్‌లో..

మువ్వన్నెల జెండా రెపరెపలు

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

కర్నూలు(న్యూసిటీ), ఆగస్టు 15: నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, కార్యాలయాల్లో 78వ భారత స్వాతంత్ర్య వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా మువ్వన్నెల పతాకాలను ఎగురవేసి వందనం చేశారు.

● నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, మేయర్ బీవై రామయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు.

● జిల్లా పరిషత్ పరిపాలన భవనంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జడ్పీ సీఈఓ జి.నాసరరెడ్డి, డీఎల్‌పీఓ తిమ్మక్క పాల్గొన్నారు.

● విశ్వేశరయ్య భవన్‌లో పంచాయతీరాజ్ కర్నూలు పీఆర్ఐ ఈఈ ఎస్‌సీఈ మద్దన్న జాతీయ జెండాను ఆవిష్కరించారు.

● ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టైపిస్టు అండ్ స్టెనో గ్రాఫర్స్ సంఘం ఆధ్వర్యంలో సి.క్యాంపు కూడలిలోని కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

● కార్మిక శాఖ కార్యాలయంలో జాయింట్ కమిషనర్ ఎం.బాలునాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉపకమిషనర్ కే.వెంకటేశ్వర్లు ఉన్నారు.

● వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో జాయింట్ కమిషనర్ ఎం. సుధాకర్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

● సీఐటీయూ, డీవైఎఫ్ఐ, ఏఐటీయూసీ, సీపీఐ ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్, ఆవాజ్, ఐద్వా ఆధ్వర్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

● పాతబస్టాండులోని అంబేడ్కర్ స్వచ్ఛభారత్ రచ్చబండ సేవాసమితి కార్యాలయంలో అధ్యక్షుడు శ్రీనివాసులు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.

● ప్రకాష్‌నగర్‌లోని అంబికా శిశు కేంద్రంలో నగర పాలక సంస్థ కమిషనర్ పీవీ రామలింగేశ్వర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

● క్లస్టర్-6 కార్యాలయంలో టీడీపీ 38, 39, 40వ వార్డుల క్లస్టర్ ఇంచార్జి వై.రామేశ్వరరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. టీడీపీ నాయకులు బీసీ.సవారన్న, సుంకులమ్మ, ఈశ్వరరావు, మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

● సుందరయ్య జంక్షన్‌లో డీవైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి అంజిబాబు జెండాను ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి నగేష్ పాల్గొన్నారు.

కర్నూలు(లీగల్): జిల్లా వినియోగదారుల కమిషన్ కార్యాలయంలో కమిషన్ చైర్మన్ కరణం కిషోర్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో కమిషన్ సభ్యులు ఎన్.నారాయణరెడ్డి, మహిళా సభ్యురాలు నజీమా కౌసర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

● రాష్ట్ర వక్ఫ్ ట్రిబ్యునల్‌లో న్యాయమూర్తి జి.భూపాల్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ట్రిబ్యునల్ సభ్యులు పాల్గొన్నారు.

● ప్రసూనా న్యాయ కళాశాలలో ప్రిన్సిపాల్ డా.ఎస్.శివాజీరావు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో కళాశాల డీన్ డా.జేవీ శివకుమార్, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

● రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయంలో కమిషన్ కార్యదర్శి పి.హనుమంతరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

కర్నూలు(అగ్రికల్చర్): కర్నూలు మార్కెట్ కమిటీ యార్డులో సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ గోవిందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదనపు సెక్రటరీలు వెంకటేశ్వర్లు, రెమిమాన్, సూపర్‌వైజర్లు కేశవరెడ్డి, నాగేష్, శివన్న పాల్గొన్నారు. డీసీఎంఎస్ కార్యాలయం వద్ద మేనేజర్ రాజేష్, కర్నూలు డీసీ ఎంఎస్ అధికారి రాజు జెండాను ఆవిష్కరించారు. అలాగే వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద జేడీ వరలక్ష్మితోపాటు ఏడీఏ శాలురెడ్డి, మండల వ్యవసాయాధికారులు విశ్వనాథ్, దస్తగిరిరెడ్డి జెండాను ఆవిష్కరించారు.

కర్నూలు(కల్చరల్): జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో టీడీపీ ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు వై.నాగేశ్వరరావు యాదవ్, నంద్యాల నాగేంద్ర, రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, టీడీపీ నాయకులు నాగరాజు యాదవ్, సత్రం రామకృష్ణుడు, షేక్ ముంతాజ్‌బేగం, కార్పొరేటర్ శివమ్మ, బాలవెంకటేశ్వరరెడ్డి, పేరపోగు రాజు, బజారన్న, క్రిష్ణోజీరావు, చంద్రశేఖర్, స్వామన్న పాల్గొన్నారు.

● కల్లూరు ఎస్టేట్‌లోని దామోదర ఆయిల్ మిల్ (కర్నూలు ఆయిల్స్) ఆవరణలో జాతీయ పతాకాలను ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు.

● నగరంలోని బీఎస్ఎన్ఎల్ భవన్‌లో కర్నూలు బిజినెస్ ఏరియా జనరల్ మేనేజర్ రమేశ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

● నగరంలోని ఎ.క్యాంపు మాంటిస్సోరి పాఠశాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా రాజ్యసభ మాజీ అధ్యక్షుడు టీజీ వెంకటేశ్ హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మాంటిస్సోరి విద్యాసంస్థల అధినేత రాజశేఖర్, కృష్ణమోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

● స్థానిక నారాయణరావు వీధిలో దివంగత స్వాతంత్ర్య సమరయోధుడు సండేల్ నారాయణరావు స్వగృహంలో ఆయన కుమారులు సండేల్ చంద్రశేఖర్, నరేంద్రప్రసాద్, తేజేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

● టీజీవీ కళాక్షేత్రం వద్ద రంగస్థల కళాకారులు గాండ్ల లక్ష్మన్న, లక్ష్మీకాంతరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

● ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్యవేదిక నగర అధ్యక్షురాలు మీసాల సుమలత జాతీయ జెండా ఆవిష్కరించారు.

● రోటరీ క్లబ్ గ్రేటర్ కర్నూలు ఆధ్వర్యంలో నగరంలోని ఎన్టీయార్ నగర్‌లోగల ఎంపీపీ పాఠశాల్లో జాతీయ పతాకాన్ని ఆవిషరించారు.

● నగర శివారు జి.పుల్లారెడ్డి కళాశాల సమీపంలోని విజ్ఞాన పీఠం అరక్షిత బాలుర పాఠశాల్లో వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ కె. మద్దిలేటి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

● నగరంలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో జరిగిన డీసీసీ అధ్యక్షుడు కె.బాబూరావుకార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప, మాజీ ఎమ్మెల్సీ ఎం.సుధాకర్ బాబు, మాజీ ఎమ్మెల్యే పి.మురళీకృష్ణ పాల్గొన్నారు.

● వెంకటరమణ కాలనీలోని రోడ్ నెం.4లో జనసేన పార్టీ కార్యాల యంలో రాయలసీమ జోనల్ కన్వీనర్ పి.పవన్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పార్టీ మహిళా నాయకురాలు అనిత, నాయకులు రామ్మోహన్ రాయల్, కరుణాకర్, రాజేశ్, జనసైనికులు, వీర వనితలు పాల్గొన్నారు.

● జగన్నాథగట్టుపైన ఉన్న ట్రిపుల్ ఐటీకి చెందిన 80 మంది విద్యార్థులు స్వచ్ఛంద రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ రిజిస్ట్రార్ గురుమూర్తి, అసోసియేట్ డీన్ నరేష్‌బాబు పాల్గొన్నారు.

● టీజీవీ కళాక్షేత్రంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం రాత్రి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. జయం రాజశేఖర రాజు కుటుంబానికి ఆర్థిక సహాయార్థం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య రూ.10వేల చెక్కును రాజశేఖర రాజు కుటుంబానికి అందజేశారు.

● కర్నూలు మండలం పంచలింగాల గ్రామంలోని గ్రామ సచివాలయం, వివిధ పాఠశాల్లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కర్నూలు పార్లమెంటు సభ్యుడు బస్తిపాటి నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకుడు కృష్ణయాదవ్, సర్పంచ్ మాధవి, ఉప సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

కర్నూలు(ఎడ్యుకేషన్): అమ్మ హాస్పిటల్ సమీపంలోని శ్రీచైతన్య పాఠశాలలో ఆర్ఐ రామాంజనేయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుహాసిని, డీన్ హుసేన్ పాల్గొన్నారు.

● విఠల్ నగర్‌లోని గుడ్ షప్పర్డ్ పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయుడు ఎంకే.రంగస్వామి జాతీయజెండాను ఆవిష్కరించారు. కరస్పాడెంట్ మిన్నల్లా, హెచ్ఎం మెహరున్నీసా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కర్నూలు(కలెక్టరేట్): కలెక్టరేట్ ప్రాంగణంలోని సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో సమాచార పౌరసంబంధాల శాఖ ఉప సంచాలకురాలు కే.జయమ్మ జాతీయ జెండాను ఎగురవేశారు.

● నగరంలోని సాయి సుబ్బయ్య రవీంద్ర విద్యాసంస్థల్లో కరస్పాండెంట్ వీబీవీ సుబ్బయ్య జాతీయ జెండాను ఎగురవేశారు.

కల్లూరు: క్రిష్ణానగర్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయం, వీకర్‌సెక్షన్ కాలనీలోని నారాయణ పాఠశాలలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. గౌరు చరిత మాట్లాడుతూ దేశానికి ప్రజలకు స్వేచ్ఛను అందించిన మహనీయుల అడుగుజాడల్లో నడవాలన్నారు. కార్యక్రమంలో కె.పార్వతమ్మ, పెరుగు పురుషోత్తంరెడ్డి, ప్రభాకర్ యాదవ్, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, రవీంద్రా విద్యాసంస్థల అధినేత జి.పుల్లయ్య, విశ్రాంత ఉద్యోగులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

● కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ చంద్రశేఖర్‌రెడ్డి, తహసీల్దారు కార్యాలయంలో కె.ఆంజనేయులు జెండాను ఆవిష్కరించారు.

● విద్యుత్ భవన్‌లో కర్నూలు ఆపరేషన్ సర్కిల్ ఎస్ఈ ఎం. ఉమాపతి, జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయంలో జిల్లా రిజిస్ట్రార్ సీహెచ్.నాగలింగేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కర్నూలు(హాస్పిటల్): కేంద్రీయ విద్యాలయంలో గ్యాస్ట్రో ఎంట్రా లజిస్టు డాక్టర్ బి.శంకర్‌శర్మ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ పాయల్ ప్రియదర్శినితో కలిసి ఆయన ఖో-ఖో, వాలీబాల్ కోర్టులను ఆవిష్కరించి ప్రాంగణంలో మొక్కలు నాటారు.

కర్నూలు(స్పోర్ట్స్): జిల్లా మాజీ సైనికుల ఆధ్వర్యంలో మాజీ ప్రెసిడెంటు గౌరవాధ్యక్షులు పీ శేషిరెడ్డి, ఆర్డినరీ కెప్టెన్ బాషాలు జాతీయ జెండాను ఎగురవేశారు.

● కల్లూరు సెట్కూరు కార్యాలయంలో సీఈవో పీవీ రమణ జాతీయ జెండాను ఎగురవేశారు.

ఓర్వకల్లు: ఓర్వకల్లు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ తిప్పన్న, పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో శివనాగప్రసాద్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో సుధాకర్, పోలీస్‌స్టేషన్‌లో కర్నూలు రూరల్ సీఐ చంద్రబాబు నాయుడు, గుట్టపాడు పంచాయతీ కార్యాయలంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, పాలకొలనులో సర్పంచ్ చదువుల సుజాతమ్మ, హుశేనాపురంలో సర్పంచు చంద్రగోవర్ధనమ్మ, పాలకొలనులో వెంకటరమణ, మీదివేములలో సర్పంచు శ్రీరెడ్డి రజితమ్మ, పూడిచెర్లలో సర్పంచు లలితమ్మ, కేతవరంలో సర్పంచ్ గోవర్ధన్, సోమయాజులపల్లెలో జయమ్మ, నన్నూరులో బ్రహ్మయ్య, ఉయ్యాలవాడలో శకుంతలమ్మ, శకునాలలో రాధిక జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే పూడిచెర్ల జడ్పీ మండల హైస్కూల్‌లో విద్యార్థులకు దాతలు కమతం వెంకటపతి, కమతం అనితలు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రంగనాథగౌడు, ఈవోఆర్‌డీ సుబ్బరాయుడు, ఎంఈవో ఓంకార్ యాదవ్, నాయకులు గోవిందరెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, చంద్ర పెద్దస్వామి, మల్లెల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేష్‌నాయక్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్, పోలీసు స్టేషన్‌లో సీఐ మన్సూరుద్దీన్ జెండాను ఆవిష్కరించారు. అలాగే ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో షాదీఖానా ముందు ముస్లిం ఏర్పాటు చేసిన జాతీయ జెండాను సీఐ మన్సూరుద్దీన్, ఎస్ఐ శ్రీనివాసులు ఆవిష్కరించారు.

కోడుమూరు(రూరల్): మండలంలోని అమడగుంట్ల జడ్పీ పాఠశాలలో టీడీపీ నాయకుడు , రిటైర్డ్ ఎస్ఈ క్రిష్ణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. హెచ్ఎం అనంతయ్య యాదవ్ అధ్వర్యంలో ఆటల పోటీల విజేతలకు బహుమతులను అందించారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల, గోరంట్ల గురుకుల, లద్దగిరి పీహెచ్‌సీల్లో వేడుకలు ఘనంగా జరిగాయి.

గూడూరు: గూడూరు నగర పంచాయతీ కార్యాలయం ఆవరణలో చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రామాంజనేయులు, సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రర్ శివకుమార్ జెండా ఎగుర వేశారు. చైతన్య సేవ సమితి కార్యాలయంలో అధ్యక్షుడు ఎల్ వెంకటేశ్వర్లు, భారతీయ హైస్కూల్‌లో కరస్పాండెంట్ ఎస్ఎండీ గౌస్ జెండాను ఆవిష్కరించారు.

● గూడూరులో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు, మాజీ వైస్ చైర్మన్ కురు కుంద రామాంజనేయులు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు గజేంద్రగోపాల్ నాయుడు, నాయకులు రేమట వెంకటేశ్వర్లు, పౌలు, మన్నన్ బాషా, కోడుమూరు షాషావలి పాల్గొన్నారు.

సి.బెళగల్: మండల కేంద్రమైన సి.బెళగల్‌తోపాటు గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. టీడీపీ నాయకులు బీమన్న, తిమ్మప్ప, ధనుంజయుడు, బాలజీ వెంకటేశ్, హరి, రామకృష్ణ, తహసీల్దార్ విజయశ్రీ, ఎంపీడీవో రాముడు, ఎస్ఐ తిమ్మారెడ్డి, గురుకుల ప్రిన్సిపాల్ బలరాముడు, హెచ్ఎంలు పాల్గొన్నారు.



జిల్లా వినియోగదారుల కమిషన్, మానవ హక్కుల కమిషన్ కార్యాలయాల్లో..



సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో, విద్యుత్ భవన్‌లో వేడుకల్లో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు


ఓర్వకల్లులో జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్


దామోదరం ఆయిల్ మిల్‌లో..


మాంటిస్సోరి పాఠశాలలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న మాజీ ఎంపీ టీజీ వెంకటేశ్


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న రవీంద్ర విద్యాసంస్థల అధినేత పీవీవీ సుబ్బయ్య


శ్రీచైతన్య పాఠశాలలో..


జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న స్వాతంత్ర్య సమరయోధుడు దివంగత నారాయణరావు కుమారులు


డీసీఎంఎస్ కార్యాలయంలో..


వాసవినగర్‌లోని వి.పుల్లారెడ్డి మెమోరియల్ హైస్కూల్లో..


విఠల్‌నగర్ గుడ్‌షప్పర్డ్ పాఠశాలలో..


గూడూరులో..


సి.బెళగల్‌లో..


ఓర్వకల్లు పోలీస్‌స్టేషన్‌లో..


పూడిచెర్లలో విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న దాతలు


కేంద్రీయ విద్యాలయంలో మొక్క నాటుతున్న డాక్టర్ బి.శంకర్‌శర్మ, ప్రిన్సిపాల్


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న టీడీపీ నాయకుడు


ఆలూరులో జెండా వందనం చేస్తున్న వీరభద్ర గౌడ్



ఆదోనిలో జెండా వందనం చేస్తున్న సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ


అరికెరలో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న వైకుంఠం శివప్రసాద్, జ్యోతి

ఘనంగా జెండా పండగ

ఆదోని, ఆగస్టు 15: స్వాతంత్ర్య వేడుకలు గురువారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్కూళ్లు, కళాశాలల్లో ఘనంగా నిర్వహించారు. టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు జాతీయ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఉమాపతి నాయుడు, భూపాల్ చౌదరి, మారుతి నాయుడు, రంగన్న, ఉమ్మీసలీం, శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రామస్వామి, బలరాముడు పాల్గొన్నారు.

● సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ వర్మ పతాకావిష్కరణ చేసి, జాతీయ జెండాకు వందనం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివ రాముడు, ఏవో వసుంధర, సర్వేయర్ వేణు సూర్య, శ్రీనివాస రాజు, డీటీలు రామేశ్వర్ రెడ్డి, రుద్ర గౌడ్, వలి భాష, దీపా, కౌసర్ భాను, వినీత్ పాల్గొన్నారు.

ఆలూరు: ఆలూరు టీడీపీ కార్యాలయం, మోడల్ స్కూల్‌లో ఆలూరు టీడీపీ సీనియర్ నేత వీరభద్ర గౌడ్ ఎస్సై నరసింహులు, ప్రిన్సిపాల్ రాఘవరావు, ఎస్ఎంసీ చైర్మన్ విశ్వేశ్వరయ్య స్వామి జెండా ఎగురవేశారు.. అరికెర గ్రామ సచివాలయంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివ ప్రసాద్, మహిళ నేత వైకుంఠం జ్యోతి, సర్పంచ్ నాగరాజు జాతీయ జెండా ఎగురవేశారు. అలాగే ప్రెస్ క్లబ్‌లో ఎస్సై నరసింహులు, మాజీ సైనికుడు రంగస్వామి, ఎంపీడీవో అల్లాబకాష్, జడ్పీటీసీ ఏరూర్ శేఖర్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గోవింద్ సింగ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రంగమ్మ, జడ్పీటీసీ ఎరూరు శేఖర్, ఎంపీడీవో అల్లా బకాష్, పోలీసు స్టేషన్‌లో సీఐ శ్రీనివాస నాయక్, ఎస్సై నరసింహులు, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో డీఈఈ మల్లికార్జునయ్య, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవోలు కోమలదేవి, చిరంజీవి రెడ్డి జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా చేపట్టిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు..

● **కోసిగి:** కోసిగి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎ.నిత్యానందరాజు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఈరన్న, సెబ్ స్టేషన్‌లో సీఐ మహబూబ్ బాషా, మేజర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అయ్యమ్మ, సర్కిల్ కార్యాలయంలో సీఐ మంజునాథ్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సతీష్ కుమార్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. అగసనూరు సమీపంలోని తుంగభద్ర నదిలోకి పుట్టిలో ఎస్‌డీఆర్ఎఫ్ దళాలతో వెళ్లి తహసీల్దార్ నిత్యానందరాజు, మత్స్యశాఖ అధికారి నాగరాజు, జాతీయ జెండాను ఎగురవేశారు.

ఆదోని (అగ్రికల్చర్): ఆదోని పట్టణంలో స్వాతంత్ర్య వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మున్సిపల్ కార్యాలయంలో, పెద్ద హరివాణం జడ్పీ పాఠశాలలో పట్టణంలోని పలు ప్రాంతాలలో జాతీయ జెండాను ఎగరవేశారు. మార్కెట్ యార్డ్‌లో సెలక్షన్ గ్రేడ్ కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి జెండా ఎగరవేశారు.

తుగ్గలి: మండలంలో స్వాతంత్ర్య వేడుకలను వైభవంగా నిర్వహించారు. తుగ్గలిలో టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్పీటీసీ సభ్యులు వరలక్ష్మి జెండా ఆవిష్కరణ చేశారు. జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి పాఠశాల టాపర్లు మొదటి, రెండు ర్యాంకులు సాధించిన విజేతలకు మొదటి బహుమతి రూ.15 వేలు, రూ.10 వేలు అందిస్తామన్నారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో సావిత్రి పాల్గొన్నారు.

మద్దికెర: మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నరసింహమూర్తి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వుశేన్ సాహేబ్, ఎంఈవో రంగస్వామి, ఏవో ఉప్పర రవి, విద్యాసాయి కళాశాలలో ప్రిన్సిపాల్ వెంకటమాధవ్, ఫ్రెండ్స్ విద్యానికేతన్‌లో రామాంజనేయులు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రమేష్‌బాబు, జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ జాతీయ జెండాను ఎగురవేశారు.

● **దేవనకొండ:** మండలంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలు, ప్రైవేట్ పాఠశాలలో జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల గొప్పతనాన్ని తెలియజేశారు. పాఠశాలలో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.

● **పత్తికొండ:** పత్తికొండ సివిల్ జడ్జి కోర్టులో జడ్జి ఎంఎస్ భారతి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో రామలక్ష్మి, డీఎస్పీ కార్యాలయం వద్ద డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో సీఐ జయన్న, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కవిత, ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో ఏపీడీ పక్కీరప్ప, టీడీపీ కార్యాలయంలో టీడీపీ నాయకులు సాంబశివారెడ్డి, బత్తిన వెంకట్రాముడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఇంకా పలు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

హొళగుంద: ప్రభుత్వ కార్యాలయాలతో పాటు, ప్రయివేట్ పాఠశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సర్పంచ్ చలువది రంగమ్మ, ఎంపీపీ నూర్‌జహాన్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, టీడీపీ సీనియర్ ఎస్ పొంపాపతి, దిడ్డి వెంకటేష్‌లు స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన వారిని స్మరించుకున్నారు. అనంతరం కార్మికులను సన్మానించారు.

ఎమ్మిగనూరు టౌన్: ఎమ్మిగనూరు మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్ గంగిరెడ్డి, చైర్మన్ రఘులు జాతీయ జెండాను ఎగుర వేశారు. ఇంకా పలు కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగుర వేశారు. అనంతరం పిల్లలు దేశభక్తి పాటలకు డ్యాన్స్‌లు వేశారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు.

మంత్రాలయం: మంత్రాలయం ఉన్నత పాఠశాలలో టీడీపీ నాయకులు రాఘవేంద్రరెడ్డి, సంస్కృత పాఠశాలలో మఠం మేనేజర్లు ఎస్‌కే శ్రీనివాసరావు, వెంకటేశ్ జోషిలు, మాధవరంలో భోజరాజు, లచ్చప్ప, అంపయ్య, రామకృష్ణ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గిరిజమ్మ, ఎంపీడీవో మణిమంజరి, తహసీల్దార్ రవి, మంత్రాలయం పోలీస్‌స్టేషన్‌లో సీఐ రామాంజులు, ఎస్ఐలు గోపినాథ్‌లు జాతీయ జెండాను ఎగుర వేశారు. వేడుకలు జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

● **గోనెగండ్ల:** మండలంలో స్వాతంత్ర్య వేడుకలను ఆయా శాఖల అధికారులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ నసూరుద్దీన్, పంచాయతీ కార్యాలయం దగ్గర గ్రామ మేజర్ సర్పంచ్ హైమావతి, ఈవో సతీష్ కుమార్, తహసీల్దార్ కార్యాలయం దగ్గర తహసీల్దార్ కుమార స్వామిలు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

పెద్దకడుబూరు: పెద్దకడబూరు తహసీల్దార్ కార్యాలయంలో డీటీ మహేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థుల స్వాతంత్ర సమరయోధుల వేషధారణలు ఆకట్టుకున్నాయి.

● **ఆలూరు రూరల్:** గ్రామాల్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా వైభవంగా జరుపుకున్నారు. కురువళ్లి, ములగవల్లి, పెద్దహోతూరు, మనేకుర్తి, మరకట్టు, ముసనహళ్లి, కొట్టాల, హత్తిబెళగల్, ముద్దనగేరి తదితర పంచాయతీ కార్యాలయాలు, ఆయా పాఠశాలల్లో సర్పంచులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఉపాధి హామీ పథకం సిబ్బంది కురవళ్లి ఏర్పాటు చేసిన జెండాను ఎంపీడీవో అల్లాబకాష్, ఏపీవో శ్రీనివాసులు ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమర యోధుడు సంగొళ్ళి రాయణ్ణ 226 జయంతి తోపాటు 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాదాసి మాదారి కురువ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్మోహన్, మంజునాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదోని రూరల్: మండల కార్యాలయంలో ఎంపీపీ దానమ్మ, ఎంపీడీవో గీతావాణి, తాలుకా స్టేషన్‌లో సీఐ నల్లన్న, ఎస్ఐ రామాంజనేయులు, ఇస్వీ పోలీస్ స్టేషన్‌లో నరేంద్ర, పెద్దతుంబళం స్టేషన్‌లో ఎస్ఐ విజయ్ కుమార్‌లు జెండాలను ఆవిష్కరించారు. పెద్దతుంబళంలో స్వాతంత్ర సమరయోధుడు క్రాంతి వీరా సంగోలి రాయన్న జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పార్థసారథి, టీడీపీ నాయకులు దేవేంద్రప్ప, పరమేష్, నాగరాజు గౌడ్, రఘునాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

● **క్రిష్ణగిరి:** మండలంలోని కంబాలపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో మాజీ జడ్పీటీసీ కేఈ జయన్న, మండల తెలుగు యువత నాయకులు కేఈ నందీష్ సర్పంచ్ మారెమ్మ, ఎంపీటీసీ చంద్రమ్మ, పేరెంట్స్ కమిటీ చైర్మన్ రవి తేజ జెండాను ఎగురవేశారు. 10వ తరగతి ఫలితాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం సాధించిన విద్యార్థులకు మాజీ జడ్పీటీసీ కేఈ జయన్న నగదు బహుమతులను విద్యార్థులకు అందించారు.

ఎమ్మిగనూరు రూరల్: ఎమ్మిగనూరు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శేషఫణి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గొల్ల కేశన్న, రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాసులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. బనవాసి జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రిన్సిపాల్ పద్మావతి, బనవాసి గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ సువర్ణలత, గురుకుల బాలికల కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాసగుప్త జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. బనవాసి నవోదయ విద్యాలయంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మండలంలోని తెర్నేకల్ గ్రామంలో ముత్తూకూరు గౌడప్ప విగ్రహానికి పూలమాల వేసి ఆయన దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన మొదటి సంగ్రామానికి గ్రామస్థులు గుర్తు చేసుకున్నారు.

చిప్పగిరి: స్వాతంత్ర వేడుకలు గురువారం చిప్పగిరి మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఏజాజ్ అహమ్మద్, ఎంపీడీవో కొండయ్య, ఎంఈవో సావిత్రమ్మ, సర్పంచ్ గోవింద్ రాజులు, వీఆర్‌వో మల్లికార్జున గౌడ్ పాల్గొన్నారు.


జెండా వందనం చేస్తున్న తుగ్గలి నాగేంద్ర

పేదల కడుపు నింపేందుకే అన్న క్యాంటీన్లు

● మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, తుగ్గలి నాగేంద్ర


మాట్లాడుతున్న కేఈ ప్రభాకర్, తుగ్గలి నాగేంద్ర

మద్దికెర, ఆగస్టు 15: అన్న క్యాంటీన్లు పునఃప్రారంభించడం వల్ల పేదల కడుపు నిండుతుందని మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర అన్నారు. గురువారం మండలంలోని పెరవలి గ్రామంలో మాజీ సర్పంచ్ ఆకుల ఆనంద్ తండ్రి సీనియర్ టీడీపీ నాయకులు ఆకుల హనుమన్న మృతి చెందిన విషయం తెలుసుకున్న వారు గ్రామానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుతున్నాయని తెలిపారు. తుగ్గలి నాగేంద్ర, కేఈ ప్రభాకర్ దాదాపు పదేళ్ల తర్వాత కలిసి గ్రామానికి రావడంతో కార్యకర్తల్లో జోష్ నింపింది. సమావేశంలో ఆకుల వేణుగోపాల్, పురుషోత్తం చౌదరి, రాజన్న యాదవ్, గూడూరు ధనుంజయుడు, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

అన్న క్యాంటీన్ల ఏర్పాటు హర్షణీయం

ఆలూరు, ఆగస్టు 15: అన్న క్యాంటీన్ల ఏర్పాటు హర్షణీయమని హాలహర్వి మండల జడ్పీటీసీ సభ్యులు కురువ లింగప్ప అన్నారు. గురువారం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదలు, కార్మికుల ఆకలి తీర్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు తిరిగి వాటిని ప్రారంభించడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు, మహాలింగప్ప, నిట్రవటి లక్ష్మన్న, సదాశివ, మారెప్ప పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం

మంత్రాలయం, ఆగస్టు 15: రైతులు, కూలీలకు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అతి తక్కువ డబ్బుతో కడుపు నిండా భోజనం పెట్టడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని టీడీపీ మండల కన్వీనర్ పన్నగ వెంకటేశ్ అన్నారు. గురువారం మంత్రాలయం రాఘవేంద్ర సర్కిల్‌లో అన్న క్యాంటీన్లు పునఃప్రారంభించడంపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో విజయరామిరెడ్డి, పాఠశాలల కమిటి చైర్మన్ గురురాజ్, తిక్కస్వామి గౌడు, నరసింహులు, యేబు, చిన్న సుంకప్ప, అండే హనుమంతు, సున్నం రామకృష్ణ, చిన్న భీమా, నాగరాజు, రఘు, రవి, భీమేష్‌లు పాల్గొన్నారు.

అందరి సహకారం అవసరం

మద్దికెర, ఆగస్టు 15 : మండల అభివృద్ధికి అందరి సహకారం అవసరమని ఎంపీడీవో నరసింహమూర్తి అన్నారు. గురువారం డీపీఏపీ కమ్యూనిటీ హాలులో సంపూర్ణత అభియాన్ గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం నీతి అయోగ్ కింద ఎంపికైందని, కష్టపడి పని చేస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందుతాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బండారు సుహాసిని, ఈవోఆర్‌డీ మద్దిలేటి స్వామి, జడ్పీటీసీ మురళీధర్ రెడ్డి, ఎంపీపీ అనిత పాల్గొన్నారు.

మఠానికి గురునివాస్ భవనం విరాళం

మంత్రాలయం, ఆగస్టు 15: బెంగళూరుకు చెందిన అశ్వథ్ నారాయణ మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠంలో రూ.3.16 కోట్లతో గురునివాస్ భవనం నిర్మించి విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు గురువారం మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థుల ఆధ్వర్యంలో వాస్తు, దుర్గ, మృత్యుంతజయ, గణపతి, శాంతి హోమాలు నిర్వహించారు. గురునివాస్ భవనాన్ని నిర్మించి ఇచ్చిన దాత అశ్వథ్ నారాయణకు పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు. కార్యక్రమంలో మఠం ఏఏవో మాధవశెట్టి, మేనేజర్లు ఎస్‌కే శ్రీనివాసరావు, వెంకటేశ్ జోషీ, శ్రీపతాచార్, ఈఈ సురేష్ కోనాపూర్, ఏఈ బద్రినాథ్, కాంట్రాక్టరు ఓబులయ్య పాల్గొన్నారు.

గెస్టు హౌస్ నిర్మాణానికి స్థల పరిశీలన

మంత్రాలయం, ఆగస్టు 15: మంత్రాలయంలో వీఐపీ గెస్టు హౌస్ నిర్మాణానికి గురువారం స్థల పరిశీలన చేశారు. గెస్టు హౌస్ నిర్మాణానికి తెలంగాణలోని నారాయణ పేట మాజీ ఎమ్మెల్యే, నవోదయ హాస్పిటల్స్ మెడికల్ ఇన్‌స్టిట్యూట్ చైర్మన్ రాజేంద్రరెడ్డి ముందుకు వచ్చారు. మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు, ఈఈ సురేష్‌కోనాపూర్, ఏఈ బద్రినాథ్ సమక్షంలో నదీతీరం, ప్రధాన రోడ్డు తదితర ప్రాంతాల్లో స్థల పరిశీలన చేశారు. త్వరలోనే ఆలయ పురావస్తు నిపుణులతో చర్చించి విశాలమైన షూట్ రూములతో కూడిన గెస్టు హౌస్‌ను నిర్మాణం చేపడుతామని దాత రాజేంద్రరెడ్డి తెలిపారు. అలాగే ముంబైకి చెందిన టీసీఎస్ (టాటా కన్సల్టెంట్స్ సర్వీస్)కు చెందిన అధికారులు రూ.16 కోట్లతో మంత్రాలయంలో అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఈ నెల 18న శ్రీకారం చుడుతున్నట్లు పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు తెలిపారు.

వెనుకబడిన ప్రాంతాల అభ్యున్నతే లక్ష్యం

హొళగుంద, ఆగస్టు 15: వెనుకబడిన ప్రాంతాల అభ్యున్నతే సంపూర్ణత-అభియాన్ ముఖ్య ఉద్దేశమని ఎంపీడీవో సుహాసీనమ్మ, ఏబీపీ కోఆర్డినేటర్ రవిశంకర్ గురువారం అన్నారు. మండలంలోని 17 పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం అవరణంలో సంపూర్ణత-అభియాన్ గ్రామ సభ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ శోభారాణి, డాక్టర్ న్యూటన్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఎదుట కౌన్సిలర్ ఆవేదన

ఆదోని, ఆగస్టు 15: ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడినా ఆదోనిలో మాత్రం కీచక పరిపాలన సాగుతోందని అమరావతి కౌన్సిలర్ లలిత ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ఎదుట తన ఆవేదనను వెళ్లగక్కారు. గురువారం కౌన్సిలర్లతో ఎమ్మెల్యే పార్థసారథి సమీక్ష సమావేశం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. తన కాలనీలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నా సమాచారం ఇవ్వడం లేదంటూ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులుతోపాటు ఇతర కౌన్సిలర్లు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు.

విద్యాభివృద్ధికి కృషి చేస్తాం

తుగ్గలి, ఆగస్టు 15: విద్యాభివృద్ధికి కృషి చేస్తామని విద్యా కమిటీ చైర్మన్ మిద్దె రవికుమార్ యాదవ్, ఎంపీపీ ఎర్ర నాగప్ప అన్నారు. గురువారం మండల పరిధిలోని జొన్నగిరిలో గత ఏడాది పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మాజీ విద్యా కమిటీ చైర్మన్ గుంతా రఘు మొదటి బహుమతి రూ.2,500, రెండో బహుమతి రూ.1,500 అందజేశారు. పేద విద్యార్థులకు అన్ని వసతులు ఉండేలా తమ వంతు కృషి చేస్తామని, పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడంతోపాటు విద్యార్థులకు విద్యా సామగ్రిని కూడా అందిస్తామన్నారు.

ఘనంగా చిన్న దశమి వేడుకలు

గోనెగండ్ల, ఆగస్టు 15: గోనెగండ్లలో చింతలాముని, నల్లారెడ్డి స్వామి వారి చిన్న దశమి వేడుకలు గురువారం తెల్లవారుజామున దేవాలయ పీఠాధిపతులు, అర్చకులు, భక్తులు ఘనంగా నిర్వహించారు. వేడుకల సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జలాభిషేకం, తులసి అర్చన, ఆకుపూజ, మహామంగళహారతి, నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఊరేగించారు. అనంతరం తెల్లవారుజామున స్వామి అశ్వాన్ని ఓబులేసు స్వామివారి దేవాలయం నుంచి ఈ చింతలా ముని, నల్లారెడ్డి దేవాలయం వరకు భక్తి శ్రద్ధలతో ఊరేగించారు. అశ్వసేవ భక్తుల కన్నుల పండువగా సాగింది. కర్నూలు, మహబూబ్‌నగర్, అదోని, రాయచూర్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చారు.


పల్లకీ ఉత్సవం నిర్వహిస్తున్న పీఠాధిపతులు

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

జూనియర్ సివిల్ జడ్జి సాయిసుభాష్


మాట్లాడుతున్న జూనియర్ సివిల్ న్యాయాధికారి సాయిసుభాష్

ఎమ్మిగనూరు, ఆగస్టు 15: మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఎమ్మిగనూరు జూనియర్ సివిల్ న్యాయాధికారి సాయిసుభాష్ అన్నారు. గురువారం పట్టణంలోని రావుస్ డిగ్రీ కళాశాలలో విద్యా చట్టాలు, మాదక ద్రవ్యాల నిర్మూలన చట్టంపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను వినియోగిస్తే చట్టపరంగా శిక్ష తప్పదన్నారు. మత్తు పదార్థాలకు బానిసలుగా మారి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి కుమారి అర్చన, న్యాయవాదులు పాల్గొన్నారు.

తొమ్మిది మందిపై కేసు నమోదు

దేవనకొండ, ఆగస్టు 15: తెర్నేకల్‌లో పొలం తగదా విషయంలో తొమ్మిది మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పొలంలో విషయంలో మాట్లాడుతుండగా ప్రసాద్ అనే వ్యక్తిపై గ్రామానికి ఆనంద మ్మ, సుమన్, రాజు, చిన్న, ప్రభావతి, రాజమ్మ, యేసన్న, ఇమ్మానేయులు, పోలు దాడి చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

పాము కాటుతో వ్యవసాయ కూలీ మృతి

తుగ్గలి, ఆగస్టు 15: వేరుశనగ కట్టె తొలగిస్తుండగా.. చిన్న తిమ్మయ్య (42) అనే వ్యవసాయ కూలీ పాముకాటుకు గురై మృతి చెందాడు. మండల పరిధిలోని మారెళ్లకు చెందిన చిన్న తిమ్మయ్య పాము కాటుకు గురై పత్తికొండ వైద్యశాలలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. తిమ్మయ్య వ్యవసాయ పనులు చేసుకొని కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆయనకు భార్య హనుమక్క, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. తుగ్గలి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వర్షం కోసం గాయత్రీ మాతకు జలాభిషేకం

ఆస్పరి, ఆగస్టు 15: మండలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల ఖరీఫ్ పంటలన్నీ ఎడిపోతుండడంతో రైతులు ఆయా గ్రామాల ప్రజలు గ్రామదేవతలకు చలవ బిందెతో జలాభిషేకం నిర్వహించారు. గురువారం శంకరబండ గ్రామస్తులు సమీపంలోని రామతీర్థ క్షేత్రంలో కొలువుదీరిన గాయత్రీ మాతకు 108 బిందెలతో జలాభిషేకం నిర్వహించారు. గ్రామంలో నుంచి బిందెలలో నీటిని తీసుకుని కళాశాల ప్రదర్శనతో ఊరేగింపుగా వెళ్లి తాళమేళాలతో ఆలయానికి చేరుకుని జలాభిషేకం నిర్వహించారు.


నీటిని ఆలయానికి తీసుకెళ్తున్న శంకరబండ గ్రామస్థులు

కన్నీటి సంద్రమైన హోసూరు

అశ్రునయనాలతో వాకిటి శ్రీనివాసులు అంత్యక్రియలు


వాకిటి శ్రీనివాసులు అంత్యక్రియలకు తరలి వచ్చిన జనం


హోసూరులో మోహరించిన పోలీసు బలగాలు

పత్తికొండ, ఆగస్టు 15: హోసూరు గ్రామం కన్నీటి మయమైంది. బుధవారం తెల్లవారుజామున హత్యకు గురైన టీడీపీ నాయకుడు వాకిటి శ్రీనివాసులు అంత్యక్రియలు గురువారం గ్రామస్థుల అశ్రునయనాలతో తుది వీడ్కోలు పలికారు. ఉదయం 11గంటలకు వాకిటి శ్రీనివాసులు ఇంటినుండి అంతిమ యాత్ర ప్రారంభమైంది. వందలాదిమంది అభిమానుల నడుమ అంతిమయాత్ర గ్రామ సమీపంలోని శ్మశానవాటికకు చేరుకుంది. కుమారులు రవి, రాహుల్ తండ్రికి అంత్యక్రియలు నిర్వహించారు. వాకిటి శ్రీనివాసులు మృతదేహానికి మాజీమంత్రి కేఈ ప్రభాకర్ నివాళి అర్పించారు. అన్ని విధాలుగా ఆయన కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. క్రిష్ణగిరి నాయకులు ఆలంకొండ నబీ, టీడీపీ మండల కన్వీనర్ శ్రీరాములు, గురుస్వామి, రఫీ నివాళి అర్పించారు. వాకిటి శ్రీనివాసులు అంత్యక్రియల నేపథ్యంలో హోసూరులో పోలీసులు గురువారం పెద్దఎత్తున మోహరించారు. డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, సీఐ జయన్నల నేతృత్వంలో పోలీసులు, ప్రత్యేక దళాల పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు. టీడీపీ నాయకులు సాంబశివారెడ్డి, బత్తిన వెంకటరాముడు, మనోహర్‌చౌదరి, వెంకటపతి, లోక్‌నాథ్, శ్రీధర్‌రెడ్డి, కడవల సుధాకర్, తిప్పన్న అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే మోసం చేశారు'

ఆదోని (అగ్రికల్చర్), ఆగస్టు 15: కూటమి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ పార్థసారథి మోసం చేశారని బైపాస్ రహదారిలో భూమి కోల్పోతున్న బాధితులు నాగరాజు, ఆనంద్ బాబు, గోవిందరాజులు, శ్రీనిధి, జగనాథ్ అన్నారు. గురువారం వీహెచ్‌ఎస్ కార్యాలయంలో వారు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి మాస్టర్ ప్లాన్‌ను మార్పించి తాము నిర్మించుకున్న ఇల్లు, ప్లాట్లు మీదుగా నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. బైపాస్ చుట్టూ తమ అనుచరులతో భూమి కొనుగోలు చేయించి లబ్ధి చేకూర్చే విధంగా చేసుకున్నారని ఆరోపించారు. మార్చిన అలైన్‌మెంట్‌తో తొమ్మిది వందల మందిమి భూమి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఎన్నికలకు ముందు ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్, పార్థసారథి కలిశామని, అలైన్మెంట్ మార్పు చేసి మాస్టర్ ప్లాన్‌కు అనుసంధానంగా రహదారి నిర్మాణం చేపట్టి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. గెలిచాక అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి అలైన్మెంట్ మార్చలేమని మాట దాట వేసి పనులు చేపట్టాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించడం అన్యాయం అన్నారు. కనీసం భూ బాధితులకు పరిహారం చెల్లించకుండా రహదారిని ఎలా నిర్మిస్తారని ప్రశ్నించారు. న్యాయం జరగకపోతే త్వరలోనే 900 మంది భూ బాధిత కుటుంబాలతో కలిసి ఆమరణ దీక్షకు పూనుకుంటామని హెచ్చరించారు.


బైపాస్ ప్లాన్‌ను చూపుతున్న బాధితులు

తంగరడోన దశమి ఉత్సవాల్లో అపశృతి

బాణసంచా ప్రమాదంలో 17 మందికి గాయాలు

ఆస్పరి, ఆగస్టు 15: మండలంలోని తంగరడోనలోని చింతల ముని నల్లారెడ్డి స్వామి దశమి ఉత్సవాలలో గురువారం అపశృతి చోటుచేసుకుంది. చింతల ముని స్వామివారి ప్రతిమను ఊరేగిస్తున్న సమయంలో భక్తులు టపాకాయలు పేల్చారు. కొందరు చిచ్చుబుడ్లు వెలిగిస్తున్న సమయంలో నిప్పురవ్వలు ఎగసి పక్కనే ఉన్న అవుట్లలో పడి పెద్ద ఎత్తున పేలుడు సంభవించింది. మంటలు చెలరేగడంతో 16 మందికి గాయాలయ్యాయి. వారిని ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ వారిలో తెలంగాణ, కర్ణాటక రాష్ట్రం నుంచి వచ్చిన ఏడుగురు భక్తులు, బైలు పత్తికొండకు చెందిన ఒకరు, నలకలకొండకు చెందిన ఇద్దరు, రామ కొండకు చెందిన ఒకరు ఉన్నారు.

పది విద్యార్థులకు రూ.లక్ష ప్రదానం

హొళగుంద, ఆగస్టు 15: హొళగుంద జడ్పీ ఉన్నత పాఠశాలలో చదివి 2023-24 సంవత్సరానికి గాను పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు టీడీపీ నాయకులు మిక్కిలినేని ప్రసాద్ తన తనయురాలు దీప్తి పేరుపై రూ. లక్ష ప్రదానం చేసినట్లు పాఠశాల హెచ్ఎం నజీర్ హమ్మద్ గురువారం తెలపారు. పదో తరగతిలో మొదటి స్థానం పొందిన కాకి అక్షయ, రెండో స్థానం హిందుజా, మూడో స్థానం ముస్కాన్‌లతో పాటు వారి తల్లి తండ్రులను సత్కరించారు.

ఆస్పరి: మండలంలోని కైరుప్పల గ్రామంలో బండమీది వెంకటేశ్వర్లు సేవా సమితి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీల విజేతలకు సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గిడ్డయ్య బహుమతులు ఇచ్చారు. కార్యక్రమంలో విరుపాక్షి, వీరేష్, రమేష్, గోపాల్, మారన్న పాల్గొన్నారు.